# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 28 | జులై | 2025 | పేజీలు: 6


## ఆండాళ్ (గోదాదేవి) తిరునక్షత్రం

5





### అట్టహాసంగా రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షునిగా

# సోయం బాపూరావు ప్రమాణ స్వీకారం

**వేలాదిగా తరలి వచ్చిన ఆదివాసీ దండు**

**ఆకట్టుకున్న సంప్రదాయాల డోలు, వాయిద్యాలు, నృత్యాలు**



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 27 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టి యు భవన్ లో రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మా జీ ఎంపీ సో యం బాపూ రావు ప్రమాణస్వీకార కార్యక్రమం అ ట్టహసంగా జరిగింది. ముందు గా స్థానిక కొమరం భీం చౌక్ లో కొమరం భీం విగ్రహానికి మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూ రావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివాసి గిరిజనుల తో కలిసి పూల మా లలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం డోలు వాయిద్యాలతో ర్యాలీగా పాదయాత్ర చేస్తూ ఎస్టియు భ వన్ కుచేరుకున్నారు. ఎస్టీయు భవన్ లో వేలాదిమంది

మిగతా 4లో..

## సరిహద్దు గ్రామాల ప్రజలు



# అక్రమ రవాణాలను అడ్డుకోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- యువత గంజాయి, పేకాట, మట్కా లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి
- విడీసీల ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధం, వీడీసీ అక్రమాలపై ఫిర్యాదు చేయాలి
- కోరాట, గిమ్మ, తర్నం గ్రామాల ప్రజలతో పోలీసులు మీకోసం
- పెన్ గంగా బ్రిడ్జి వద్ద నది ప్రవాహం పరిశీలన
- మూడు గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత

6

### జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన

# జిపిఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షలు

పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



6

## ముగిసిన సిఆర్‌టిఎస్‌జిటి పరీక్ష

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో నిర్వహించిన సి.ఆర్.టి. ఎస్. జి. టి. పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని టి.జి. టి.డబ్ల్యూ.యు.ఆర్.జె.సి. (పి. టి. జి.– బాలుర), ఆశ్రమ పాఠశాల (బాలికలు) ఆసిఫాబాద్ (స్పోర్ట్స్ స్కూల్) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన సి.ఆర్.టి. ఎస్.జి.టి. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని అత్యవసర సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో పాటు పారిశుధ్యం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో పరీక్ష కొనసాగిందని తెలిపారు.



## ఎరువుల సరఫరాలో రైతులకు

# ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్
- పలు పిఎసిఎస్ ఎరువుల కేంద్రాల తనిఖీ



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 27 (ప్రజాజ్యోతి):** రైతులకు ఎరువుల సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు కలి గించిన సంబంధీకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉ మ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరి కిరణ్ హెచ్చరించారు. జి ల్లాలోని గుడిహత్నూర్, బోథ్ మండలాల ప్రాథమిక వ్యవ సా య సహకార సంఘాల (పిఎసి ఎస్) కేంద్రాలు, గోదాములను ఆదివారం ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్, జిల్లా క లెక్టర్ రాజర్షి షా తో కలిసి సం దర్శించారు. ఈ సందర్భంగా పి ఎసిఎస్ కేంద్రాల్లో అమల వు తున్న ఆన్‌లైన్ పేమెంట్ విధా నం, ఎరువుల నిల్వలు, పంపి ణీ తదితర అంశాలను సమీ క్షించారు. పిఎసిఎస్, ఎఆర్ ఎస్ కె వంటి దుకాణాల్లో సరి పడా ఎరువుల నిల్వలు ఉండేలా తగిన చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించా రు. ప్రతి ఎరువుల దుకాణంలో గత వారపు సగటు అమ్మకాల ను ఆధారంగా చేసుకుని రాను న్న నాలుగు రోజుల అవసరా న్ని గుర్తించి ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇ బ్బంది కలగకుండా చర్యలు చే పట్టాలని సూచించారు. అలాగే ఈ–పాస్ మెషీన్‌ల ద్వారా ఎరువుల అమ్మకాల వివరాలను తన ఆధార్ కార్డుతో స్వయంగా పరిశీలించారు. సాంకేతికత వినియోగం ద్వారా వేగవంత మైన, పారదర్శకమైన సేవలు అందిస్తున్న పిఎసిఎస్ సిబ్బంది పనితీరును ఆయన ప్రశం సించారు.

### బోథ్ ఆసుపత్రి తనిఖీ

అనంతరం బోథ్ ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాన్ని సందర్శించిన వార్డులను పరిశీలించారు. అ నారోగ్యంతో చికిత్స పొందు తున్న చిన్నారి ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకుని, ప్రత్యే క వైద్యం అందించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించా రు.ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు 3 సంవత్సరాల (స్వీటీ) చిన్నారిని బోథ్ పిహెచ్ సి నుం డి అదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రికి తరలించి, పిల్లల వార్డులో అవసరమైన పరీక్షలు, చికిత్స లు అందిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్ తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని, లేచి నడుస్తుందని, పిడియాట్రి షన్ సలహామేరకు అవసర మైతే హైదరబాద్ కు తరలిం చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వర్షా కాలాన్ని దృష్టి లో ఉంచుకొని, రోగులకు మె రుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, మందుల నిల్వలపై అ ధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అవసర మై న మందుల ఇండెంట్లను సమ యానికి పంపిస్తూ సేవలలో అంతరాయం లేకుండా చూడా లని ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరి కిరణ్ శని, ఆది వారం ఈ రోజు రెండు రోజుల పాటు నిర్వహించిన సమావే శం, పర్యటనలో సంతృప్తి వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు డిసిఓ మోహన్, డిఏఓ శ్రీధర్ స్వామి, తహసీల్దార్ కవిత, డిఎం హెచ్ ఓ నరేందర్ రాథోడ్, అదునపు డిఎం హెచ్ ఓ మనోహర్, వై ద్య సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.





## వివాహ నిశ్చితార్థ శుభకార్యానికి హాజరైన గజానంద్ నాయక్



**నార్నూర్, జూలై 27 (ప్రజాజ్యోతి):** మాజీ జడ్పీటీసీ హేమలత బ్రీజులాల తమ్ముడు, వ్యాపారి విఠల్ కర్మన్కర్ కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుక స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ శుభకార్యంలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధు వరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో రాథోడ్ ఉత్తం, మాజీ ఎంపిటీసీ పరమేశ్వర్, మాజీ జడ్పీటీసీ రూపావతి జ్ఞానోబా పుష్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు లోకండే, షేక్ దాదే అలీ, దుర్గే కాంతారావు, కేశవరావు లోకండే, సుల్తాన్ ఖాన్, రాథోడ్ దత్తరాం, పిసా చైర్మన్ రాథోడ్ సికిందర్, సయ్యద్ ఖాసిం జాదవ్ కైలాస్, రాథోడ్ దేవికా బాయి, దుర్గే రుక్మాబాయ, జాదవ్ బాలాజీ, భీక్కు చౌహాన్, అనిల్ నాయక్, హరిచంద్ , అన్నా భావు సాటే కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉద్దవ్ కాంబ్లె, సత్తార్, రాథోడ్ అశోక్, చౌహాన్ ప్రకాష్, బిజెపి కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, రాథోడ్ సుభాష్, ఫెరోజ్ ఖాన్, జాడీ నాగారావు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాసుదర్శన యాగం

### పద్మావతి ఆలయ పూర్వ వైభవానికి సమితి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 26 (ప్రజాజ్యోతి )** నిర్మల్ పట్టణం బాలాజీ వాడ పద్మావతి అమ్మ వారి ఆలయంలో ఆదివారం శ్రీ చక్ర సహిత మహాసుదర్శన యాగం వైభవంగా జరిగింది .వేద పండితులు టి.కే రామకన్నన్, ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం విష్వక్సేన ఆరాధన పుణ్యాహవచనం జరిపించారు. పంచసూక్త శ్రీచక్ర సహిత మహాసుదర్శన యాగం క్రతువు ను అత్యంత సంప్రదాయంగా నిర్వహించారు. సుదర్శన యాగ ఫలితాలను భక్తులకు సవివరంగా తెలిపారు. ఆలయ వవస్థాపకులు, పోషకులు ధర్మకర్తలకు అండగా అమ్మ వారి ఆలయ పూర్వ వైభవానికి యాగ సమితిని ఏర్పాటు చేశారు. ప్రముఖ వ్యాపార వేత్త ఆమేడ శ్రీధర్ నేతృత్వంలో, పద్మావతి, హరిక,రాజుల దేవి రాజశేఖర్ పతిక రమేశ్ ,గంధం సుధాకర్ లు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రతి ఆది వారం ఈ యాగం వుంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని అమ్మకృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు .



## ఘనంగా నల్ల పోచమ్మ వార్షికోత్సవం



**ఖానాపూర్ జూలై 27( ప్రజా జ్యోతి)**

ఖానాపూర్ పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలోని రెయిన్కొని వాగు వద్ద నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ నాలుగవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా జఫ హెూమాదులు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి ప్రత్యేక అలంకరణతో అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించి తీర్థ ప్రసాదాలతో పాటు ఆలయ కమిటీ మహా అన్నదానాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు బిక్నూరి ఈశ్వర చారి ఆలయ కమిటీ సభ్యులు ఆ ప్రాంత కౌన్సిలర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థినీల గోడు మరిచినట్లేనా

- తెరపైకి కీచక ఉపాధ్యాయుడి బదిలీ వ్యవహారం
- అధికారులు మామూలుగానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు
- మంత్రి తీరుపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం




**చెన్నూరు, జూలై 27 (ప్రజాజ్యోతి):** గిరిజను విద్యార్థినీలపై వివక్ష చూపిస్తూ, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కోటపల్లి మాజీ ప్రధానో పాధ్యాయుడిపై నేటికీ చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు కోటపల్లి మండల పరిధిలో వెల్లువెత్తు తున్నాయి. ఇటీవలే చెన్నూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఓ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడంతో పాటు మరో ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు అధికారులు జారీ చేయగా, అధికారుల తీరుపై స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఓ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న ఉపాధ్యాయుడిని కొన్ని గంటల వ్యవధిలోనే ఏడుగురు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్న అధికారయంత్రాంగానికి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని కేవలం బదిలీ మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని, కీచక ఉపాధ్యాయుడి తీరుతో తీవ్ర మనోవేదనకు గురైన గిరిజన విద్యార్థినీలు రోడ్డెక్కి గోడు వెళ్ళబోసుకున్నా వారిని నిర్బంధించి కీచకుడికి అధికారులే కొమ్ము కాసారని, ఈ వ్యవహారంలో గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఓ కీలక అధికారితో పాటు ఓ మంత్రి వ్యక్తిగత సహాయకుడికి భారీగా ముడుపులు ముట్టిన కారణంగానే అట్టి కీచక ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలగించకుండా బదిలీ మాత్రమే చేసారని, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడి వ్యవహారం తెలిసినప్పటికీ మంత్రి మౌనం పాటించడం వెనక మారేదో ఆంతర్యం ఏంటని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## మంత్రి మౌనం సిగ్గుచేటు




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మ దిన వేడుకల్లో భాగం గా చెన్నూరు ఎస్సీ వాడ ప్రభుత్వ పాఠశాలలో కుర్చీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానో పాధ్యాయుడిని సస్పెండ్ చేయడం దారుణం. ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని రాజకీయ లబ్ది కోసం సస్పెండ్ చేసిన మంత్రి, అధికారయంత్రాంగం కోటపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆత్మ విమర్శ చేసుకోవాలి. కేవలం కాసుల కోసం కక్కుర్తి పడి అధికారయంత్రాంగం కీచక ఉపాధ్యాయుడిని బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. ఈ వ్యవహారం తెలిసినా మంత్రి మౌనం వహిస్తూ, గిరిజన బాలికలపై వివక్ష చూపెడుతున్నాడు. విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడికి కొమ్ము కాస్తున్న అధికారులు, మంత్రికి దళిత విద్యార్థినీలకు అవసరార్థం కుర్చీల పంపిణీలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసే హక్కు లేదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గిరిజన విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలగించి, చెన్నూరు ఎస్సీ వాడ ప్రభుత్వ ఉపాధ్యాయుడి సస్పెన్షన్ ఆర్డర్‌ను నిలిపివేయాలి.

**సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకుడు**

# మత్తు వద్దు.. భవిష్యత్తు ముద్దు

- మాదకద్రవ్యాలతో మానవాళికి ముప్పు
- భూ సంబంధిత తగాదాలను న్యాయ పరంగా పరిష్కరించుకోవాలి
- భూ సమస్యల కోసమే భూభారతి
- ఆపదల అన్నివేళలా 100కు డయల్
- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు





**బోథ్, , జూలై 27 (ప్రజాజ్యోతి):** బోథ్ మండలంలోని కుచులాపూర్ గ్రామంలో ఆదివారం బోథ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్న అన్నివేళలా పోలీసులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యంగాయువత మత్తుకు దూరంగా ఉండాలని మంచి కలలు కంటూ భవిష్యత్తుపై నమ్మకంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. సంకల్పంతో ముందుకు సాగితే సాధ్యం కానిది ఏదీ లేదని తెలిపారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా మోసపోతే వెంటనే 1930కి డయల్ చేయాలని తెలిపారు. అలాగే భూ సంబంధిత తగాదాలను సామరస్య పూర్వకంగా న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని, భూ భారతి లాంటి చట్టాలను వినియోగించుకోవాలని కోరారు. కుటుంబ తగాదాలను పరిష్కరించు కోవడానికి పోలీస్ స్టేషన్లో ప్రత్యేక ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

# ప్రశాంతంగా లైసెన్స్డ్ ల్యాండ్ సర్వేయర్‌ల అర్హత పరీక్ష

### కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 27, (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో లైసెన్సుడ్ ల్యాండ్ సర్వేయర్ ల అర్హత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా కేంద్రం లోని ప్ర భుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అం డ్ కామర్స్ లో ఏర్పాటు చేసిన లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్‌ల అర్హత పరీక్ష కేంద్రాన్ని ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ రాజర్షి షా , అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రాలను, హాజ రు శాతాన్ని పరిశీలించి, మొ త్తం అభ్యర్థులు 155 మంది కాగా అందులో లైసెన్స్ సర్వే యర్ పరీక్షకు ఉదయం, మధ్యాహ్నం పరీక్షకు హాజరైన అభ్యర్థులు 129 మంది హాజ రు కాగా, 26 మంది గైర్హాజర య్యారని అన్నారు. కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి రాజలింగు, సర్వేలాండ్ అధికారి, ప్రిన్సిపల్,తదితరులు ఉన్నా రు.

# లక్కీడ్రాలో వచ్చిన అవినీతికి పాల్పడి వికలాంగురాలిని తప్పించారు



**ఖానాపూర్, జూలై 27 (ప్రజాజ్యోతి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఖానాపూర్ పట్టణంలో కేటాయించిన డబుల్ బెడ్ రూములు 100% అవినీతి జరిగిందని లక్కీ డ్రా లో వచ్చిన నిరుపేద వికలాంగురాలిని సైతం తొలగించి ఇల్లు అమ్ముకున్నారని వామపక్ష నాయకులు పసుపుల వెంకన్న సునారి కారి రాజేష్ పీటర్ దుర్గం లింగన్న గౌస్ రాధా సునీత స్వప్న పద్మ తో పాటు పలువురు మహిళాలు పాల్గొని ఆరోపించారు కేటాయింపులు అవినీతికి పాల్పడిన అప్పటి అధికారులను నాయకులను కఠినంగా శిక్షించాలని అన్నారు కొమరం భీమ్ చౌరస్తాలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వికలాంగురాలితో నిరసన వ్యక్తం చేసి పారదర్శకంగా విచారణ జరిపి అనర్హులను తొలగించి అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు సర్వేలో లోపాలు జరిగితే తిరిగి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# క్రమశిక్షణతో కష్టపడితే ఏ లక్ష్యానికైనా చేరుకోవచ్చు

### దీక్షా జూనియర్ కళాశాలలో "ఆరంభం" పేరుతో ఫ్రెషర్స్ డే

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక తిరుమల గార్డెన్స్ లో దీక్షా జూనియర్ కళాశాల "ఆరంభం" అనే పేరుతో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తిరుపతి ప్రమోద్ రావు జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నాడి వెంకట్ రెడ్డి మొదటగా ప్రారంభోపన్యాసం చేస్తు నూతనంగా కళాశాలలో ప్రవేశించిన విద్యార్థులకు హార్దిక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడితే ఏ లక్ష్యానికైనా చేరుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ కొబ్బాయి శంకర్ పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని తెలిపారు. విలువలు మరియు నైతికతతో కూడిన విద్యను పొందుతూ జీవితం లో ముందుకు సాగాలని వివరించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం ఎంసెట్ ర్యాంకర్లను, క్లాస్ టాపర్లను సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కొసమెరుపుగా ఒక సీనియర్ విద్యార్థి చేసిన మిమిక్రీ మరియు మ్యాజిక్ షో పలువురిని రంజింపచేసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,అధ్యాపకేతర బృందం అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.









# అట్టహాసంగా రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షునిగా

# సోయం బాపూరావు ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి ...)

ఆది వాసి గిరిజనుల, పలువురు నాయకుల ముందర మాజీ ఎంపీ సోయం బాపూరావు రాజ్ గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్య క్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, గోండ్వానా సమితి జాతీయ ఉపాధ్యక్షు సిడాం అర్జు, సోయం బాపూరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మహా రాష్ట్రల నుండి ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసీలు హాజరయ్యారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్, టిపిసిసి ఉపాధ్య క్షురాలు ఆత్రం సుగు ణక్కమా జీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డిసి సిబి ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లెపూల నర్సయ్య, కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కా గ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతిని ధి పసుల చంటి, బోథ్ ఆత్మ ఛైర్మన్ రాజూ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బోథ్, ఆదిలాబాద్ అ సెంబ్లీ నియోజకవర్గాల ఇన్చా ర్జిలు ఆడే గజేందర్, కంది శ్రీని వాస రెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి సోయం బాపూరావు మాట్లాడుతూ కొంతకాలంగా ఆదివాసుల కోసం పోరాడుతున్న తనను ఎవరు విమర్శించినా పట్టించుకోనని, పులి ఒక అడుగు





వెనుకకు వేస్తే ఓడినట్టు కాదని, అది వేటా డడానికి అని హెచ్చరించారు. తుడుందెబ్బ నాయ కులు చిల్లరవేషాలు మానుకోవాలని హితవు పలికారు. గతంలో తా ను బిజెపిలో ఉండి కూడా ఖా నాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను గెలిపించాలని పిలుపు ని చ్చానని, అదేవిధంగా ఆత్రం సక్కు కోసం తన ఎమ్మెల్యే టికె ట్ ను సైతం వదులుకున్నానని తెలిపారు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షునిగా ఉండి ఆదివాసు ల కోసం తన సొంత ఇంటిని సై తం అమ్ముకొని, ఆదివాసుల కోసం పని చేశానని అన్నారు. ఇప్పుడు రాజ్ గొండ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత కూడా అవసరమై తే తన ఇంటిని సైతం మరోసారి అమ్ముకోవడానికి ఆదివాసుల ఏకతాటిపై తీసుకు రావడా నికి కృషి చేస్తానన్నారు. సో యం ఏమి చేశాడని విమర్శిం చే నాయకులు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని మండి పడ్డారు.

## కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తుంది

## టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసీల సంస్కృతి సాంప్ర దాయాలపై దెబ్బ కొట్టి, ఆదివా సి చట్టాలను నిర్వీర్యం చేస్తుం దని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సు గుణక్క అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవనంలో రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లు, మాజీ ఎంపీ సోయం బా పూరావు ప్రమాణ స్వీకార మ హెూత్సవానికి సుగుణక్క హాజ రయ్యారు. ఈ సందర్భంగా సు గుణక్క మాట్లాడుతూ రాజ్ గోండ్ సేవా సమితి పార్టీల కతీ తంగా ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఖనిజ సంపద మొత్తం ఆదివాసీలు నివసిస్తున్న అడ వుల్లోనే ఉంది కాబట్టి,వారిని అడవుల్లో నుంచి వెళ్లగొట్టి కని జ సంపదను అంబానీ, ఆధానీ లకు కట్ట పెట్టేందుకు మోడీ ప్ర భుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఆదివాసి చట్టా లను తుంగలో తొక్కుతూ వారి అభివృద్ధిని అడ్డుకుంటున్న కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్ర లను తిప్పి కొట్టాలని, దేశంలో ని ఆదివాసీలు అందరూ ఏక మయ్యి ఆదివాసి చట్టాలను, అడవులను కాపాడుకోవాల్సి న అవసరం మనందరిపై ఉంద ని పేర్కొన్నారు. గొండ్వాన జా తీయ నాయకులు సిడాంఅర్జు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డిసిసిబి ఛైర్మన్ అడ్డి భోజరెడ్డి, జిల్లా గ్రం థాలయ ఛైర్మన్ మల్లెపూల న ర్సయ్య, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్, బోథ్ నియోజక వర్గాల ఇన్చార్జిలు కంది శ్రీకాంత్ రెడ్డి, ఆ డే గజేందర్, కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన రాజ్ గోండ్ సే వా సమితి నాయకులు, గోం డ్వాన పంచాయతీ రాయ్ సెం టర్ సార్ మెడీలు, పటేల్స్, దేవరీ, మహాజన్ లు, తొమ్మిది తెగల ఆదివాసీ పెద్దలు తదిత రులు పాల్గొన్నారు.

## సోయం ప్రమాణంకు హాజరైన సిరికొండ నేతలు



తెలంగాణ రాష్ట్ర రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గా మాజీ ఎంపీ సోయం బాపూ రావు ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ టి యు భవన్ లో పదవీ బాధ్యతలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సిరికొండ మం డల ఆదివాసి గిరిజన సంఘా ల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లుగా సోయం బాపూరావు గారి ప్రమాణ స్వీకారం సంద ర్భంగా నిర్వహించిన ర్యాలీలో సిరికొండ మండలం ఆదివాసి నాయకులు పాల్గొన్నారు. వీరి తో పాటు సిరికొండ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులతో కలిసి ఘ నంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల సమస్యల సాధన కోసం సోయం బాపూరావు అ డుగు జాడల్లో నడుచుకుంటా మని, సంఘం మరింత బలో పేతం చేయడానికి తమ వం తు కృషి చేస్తామని అన్నారు.



## సోయం బాపురావుని ఘనంగా సన్మానించిన ఇచ్చోడ నాయకులు

రాజ్ గోండ్ సేవా సమితి తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులుగా నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎస్ టి యు భవన్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్న మాజీ పా ర్లమెంట్ సభ్యులు, సోయం బాపురావ్‌ని ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘ నంగా సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుమ్రం కోటేష్, మాట్లా డుతూ దశాబ్దాలుగా గిరిజనులు ఎదుర్కొం టున్న సమస్యలపై గల మెత్తి అహర్నిశలు కష్ట పడుతూ విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉండాలని, జీవో 49 తాత్కాలి కంగా ముఖ్యమంత్రికి వివరించి రద్దు చేపించిన సోయం బా పూరావుకి రాష్ట్ర అధ్యక్షుడు పదవి ఇవ్వడం బాగుందని ఆ యన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల.చంటి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని వారిని శా లువాతో సన్మానించారు.

## ఆదివాసుల అభివృద్ధే సోయం తపన

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియో జకవర్గ ఇంచా ర్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ మాజీ ఎంపీ సోయం బాపురావు ఆదివాసుల సంక్షే మం కోసం తన జీవితాన్ని అం కితం చేశారని అన్నారు. ఆది వారం ఎస్టీయూ భవన్ లో జరి గిన సోయం బాపూరావు రాజ్ గోండ్ రాష్ట్ర అధ్యక్ష పదవీ ప్ర మాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్టాడుతూ గతం లో బీజేపీ తో సంబంధం లేకుండా కేవలం తన బలం బలగం తో ఎంపీగా గెలిచారని పేర్కొన్నారు. ఆది వాసీ సమాజమే సోయం ను కాపాడుకోవాలని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయ న పనిచేశారని, జీవో 49 ఉప సంహారణ కోసం కృషి చేశారని గుర్తు చేశారు. తాను కూడా ఆ దివాసులకు ఎల్లప్పుడూ తోడు గా ఉంటానని భరోసా ఇచ్చా రు. త్వరలోనే సోయం కు కా ర్పొరేషన్ పదవి వరిస్తుందని ఆకాంక్షించారు.

## సోయం బాపూరావు ప్రమాణ స్వీకార ర్యాలీలో పాల్గొన్న కం ది శ్రీనివాసరెడ్డి

రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎంపీ సో యం బాపూరావు ప్రమాణ స్వీ కారం కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ నేతలు అదివాసీ నేత లతో కలిసి ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన ఈ ర్యాలీలో నాయకులు తొలుత కొమురం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించా రు. కొమురం భీం చౌరస్తా నుం డి సమావేశస్థలం ఎస్టీయూ భవన్ వరకు పాదయాత్ర చేశా రు.

## సోయం బాపూరావుని ఘనంగా సన్మానించిన ఇచ్చోడ నాయ కులు

రాజ్ గోండ్ సేవా సమితి తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులుగా నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎస్ టి యు భవన్ లో ప్రమా ణ స్వీకారం చేస్తున్న మాజీ పా ర్లమెంట్ సభ్యులు, సోయం బా పురావ్ ని ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘ నంగా సన్మానించి, హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. ఇందు లో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుమ్రం కోటేష్, మాట్లా డుతూ దశాబ్దాలుగా గిరిజను లు ఎదుర్కొంటున్న సమస్యల పై గల మెత్తి అహర్నిశలు కష్ట పడుతూ విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉండాలని, జీవో 49 తాత్కాలి కంగా ముఖ్యమంత్రి కి వివరిం చి రద్దు చేపించిన సోయం బా పూరావుకి రాష్ట్ర అధ్యక్షుడు పదవి ఇవ్వడం బాగుందని ఆ యన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల.చంటి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని వారిని శా లువాతో సన్మానించారు.



# ఆండాళ్ (గోదాదేవి) తిరునక్షత్రం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, , జూలై 27 (ప్రజాజ్యోతి):** ఈరోజు ఆండాళ్ తల్లి పుట్టిన రోజు. కలియుగం ప్రారంభం అయిన 93 వ సంవత్సరంలో ఆండాళ్ తల్లి అవతరించినది. కలియుగం ఆరంభం అయిన తరువాత నర నామ సంవత్సరంలో పూర్వ పాల్గుని నక్షత్రంలో సూర్యుడు కర్కాటక రాశిలో ఉండగా శ్రావణమాస ఆరంభం అయ్యిన తరువాత ఆండాళ్ తల్లి తులసి వనంలో విష్ణుచిత్తుల వారికి లభించినది. విష్ణుచిత్తులు చాలా భక్తి కల మహనీయుడు , అందుకే లోకం పెరియ ఆళ్వార్ అని కీర్తించేది. భగవత్ ప్రేమవిషయంలో పెద్దరికం కల వాడు. ఆళ్వార్ అంటే భగవత్ ప్రేమ సాగరంలో మునిగి తేలినవాడు అని అర్థం. భగవత్ ప్రేమ అనేది ఒక పెద్ద సాగరం అని అనుకుంటే , అందులో మునిగి , అడుగుదాకా వెల్లి తిరిగి బయటికి వచ్చి , ఇంత ఉంది సుమా ! అని బయటి లోకానికి తెలియజేసిన వాల్లను ఆళ్వారులు అని అంటాం. ఈ ఆళ్వారులు ద్వాపరంలో ఒక నలుగురు , కలియుగంలో మొదటి శతాబ్దానికి చెందినవారు ఒక ఆరుగురు. నమ్మాళ్వార్ తో పాటు ఆయన శిష్యుడైన మధుర కవి , ఇక విష్ణుచిత్తులవారి కుమార్తెగా ఆండాళ్ తో కలిసి మొత్తం పన్నెండు మంది ఆళ్వారులు. భగవంతుడు అంటే ఏమిటి , ఆయనను ఎట్లా ప్రేమించాలి అని లోకానికి ఆవిష్కరించిన మహనీయులు వీల్లంతా.

విష్ణుచిత్తులవారు పాండ్య దేశపు సభకు వెల్లి , భగవంతుని అనుగ్రహంచే , తత్వం అంటే ఇట్లా ఉంటుంది అని నిర్ణయంచేసిన మహనీయుడు. ఆ పాండ్య రాజు ఆయనని ఏనుగు అంబారి పై ఉరేగించి బట్టర్పిరాన్ అని బిరుదిచ్చారు. అప్పుడు ఆ రాజుద్వారా ఆందిన సంపదతో శ్రీవెల్లిపుత్తుర్ ఆలయ గోపురం , ప్రాకారాదులకు కైకర్యంగా వినియోగించారు. తులసివనం పెంచి , తులసి మాలలను కట్టి స్వామికి అర్పించేవాడు ప్రతి దినం. ఒకనాడు ఆయనకు ఒక పాప ఆ తులసి వనంలో లభించింది. ఆయనకు సంతానం లేకపోవడంచే ఆమెపై మమకారంతో కృష్ణుడిగా భావించి పెంచాడు. శ్రీకృష్ణుడు యశోదమ్మకి కనకుండానే లభించాడో , ఈయన తను యశోదగా భావించి ఆ పిల్లని శ్రీకృష్ణ అంశగా భావించి పెంచుకున్నాడు. తులసి మాలని తమిళంలో కోదై అంటారు , ఆమెకు కోదా అని పేరు పెట్టుకున్నాడు. సంస్కృతంలో అది క్రమేపి గోదాగా మారింది. భగవంతుని కథలు ఆ గోదాదేవికి చెప్పుతూ పెంచారు ఆమె తండ్రి , అలా శ్రీకృష్ణ భక్తితో పెరిగింది. ఆమెను కృష్ణుడిగా భావిస్తూ తనను యశోదగా భావిస్తు విష్ణుచిత్తులవారు ఎన్నో పాటలు పాడేవారు. శ్రీకృష్ణుడి జ్ఞానం కల్గిఉండటంచే ఆయనను ఎలాపొందాలని కోరిక కల్గితే , వాల్ల తండ్రి వివిద దివ్యదేశాల గురించి తెలిపాడు. శ్రీరంగనాథున్ని ప్రేమించింది గోదాదేవి. ఒకప్పుడు విభవంలో మన వద్దకు శ్రీకృష్ణుడిగా వచ్చినప్పడిలా ఇప్పుడు అర్చామూర్తిగా ఉన్నాడని తెలుసుకొని అట్లాంటి అనుభూతిని పొందింది గోదా. తన చుట్టు ఉన్న ఊరినే నందగోకులంలా , తన చుట్టూ వారినే గోపికలవలె , ఆ వూరి వటపత్రశాయి మందిరాన్నే నందగోప భవనంగా భావించింది. ఆనాడు గోపికలు చేసిన వ్రతాన్ని తాను చేసింది. అలా భావిస్తూ రోజుకో పాటని పాడేది. మరి మాములు పాటలు కావు , సర్వ వేద సారం అని పిలవబడే తిరు-ప్పావై అనే ముప్పై పాటల్ని పాడింది గోదా. ఇంకా భగవంతుని దర్శనం కల్గలేదు, అప్పుడు తన వేదనని తెలియజేస్తూ నాచియార్ తిరుమొఝ్లి అనే మరొక నూట నలభై మూడు పాటల దివ్య ప్రబంధాన్ని పాడింది. అప్పుడు అర్చామూర్తిగా ఉన్న రంగనాథుడు చలించి , తన వద్ద ఉన్న అర్చకుడిని ఆదేశించి గోదాదేవిని శ్రీవిల్లిపుత్తూర్ నుండి పిలిపించుకుని , శ్రీరంగ క్షేత్రంలో రంగవిళాస మండపంలో మానవ కన్యగా ఉన్న ఆమెను వివాహమాడాడు. అమె స్వామి సన్నిదానంలో చేరిపోయింది. తండ్రిగారు అయ్యో నా గోదా ఏది అని విలపిస్తుంటే , భగవత్ తత్వం తెలిసినవాడైనందుకు రంగనాథుడు ఆ విగ్రహరూపంలోనే ఆయనతో విలపించవలదు మీరు మీ వూరికి వెల్లండి , నేను గోదా దేవితో పాటు అక్కడికి వస్తాను అని ఆదేశించాడు.

**కర్కటే పూర్వఫల్గున్యాం తులసికాననోద్భవామ్ !**
**పాండ్యే విశ్వంభరాం గోదాం వందే శ్రీరంగనాయకీమ్ !!**
**నీళాతుంగ స్తనగిరితటీ సుప్తముద్బోధ్య కృష్ణం**
**పారార్థ్యం స్వం శ్రుతి శత శిర సిద్ధ మధ్యాపయంతీ**
**స్వోచ్ఛిష్టాయాం స్రజినిగళితం యా బలాత్కృత్య భూంక్తే**
**గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏవాస్తు**
**భూయః**

విష్ణుచిత్తులవారు శ్రీవిల్లిపుత్తూర్ చేరగానే స్వామి రంగమన్నార్ , అంటే రంగరాజుగా గరుడవాహనంపై గోదాదేవితో కల్సి వేంచేసాడు. శ్రీవిల్లిపుత్తూరులో అసలు దేవాలయం వటపత్రశాయిదే , కాని గోదాదేవి రంగనాథుడిని పొందాక , గోదాదేవి ఆలయం తర్వాత ప్రసిద్ది చెందినది. పెద్దగోపురం కనిపించేది వటపత్రశాయి ఆలయంకు చెందినది. ప్రక్కన గోదాదేవి నివసించే ఇల్లు ఆమె మందిరంగా ఉంది ఈనాటికి కూడా . ఆగోదాదేవి అలా సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపంగా అవతరించి భూమినంతా తరింపజేసింది. తల్లి తన పిల్లల్ని స్తన్యముల ద్వారా పోశిస్తుందో , అలా గోదాదేవి తిరుప్పావై , నాచియార్ తిరుమొఝ్లి అనే రెండు దివ్యప్రబంధాలను లోకానికి ఇచ్చి ఈ జీవరాశినంతా పోశిస్తుంది.

రామచంద్రుడిని వివాహమాడిన సీతాదేవి కంటే గోదాదేవే ఒక్క అడుగు ముందు అని అంటుంటారు. ఇద్దరూ అయోనిజలే , భూమిలో లభించినవారు. యజ్ఞానికి అని మామూలు క్షేత్రాన్ని దున్నుతుంటే సీతమ్మ లభించింది, పరమాత్మకు అర్పించదగిన పరిశుద్దమైన తులసివనంలో మన అమ్మ గోదా లభించినది. తులసికి వేరు మొదలుకొని చివరిదాకా అణువణువునా పరిమళం నిండి ఉన్నట్టుగానే గోదాదేవి తనలో ఉండే ప్రతి ప్రవృత్తిలో కూడా శ్రీకృష్ణ ప్రేమ పరిమళం నిండి ఉంది. ఇక పెంచినవాడిని చూస్తే, జనక చక్రవర్తి కర్మ యోగి , పరిపాలకుడు. గోదాదేవిని పెంచిన విష్ణుచిత్తులు భక్త శిఖామణి , పరమ వైదికోత్తముడు.

వంశంలో కూడా గోదా ఒక మెట్టు ఎక్కువే ! ఇక చేపట్టిన వాడిని చూద్దామా అంటే ఆయన రాముడు , మరి గోదా చేపట్టిన ఆయన రంగనాథుడు , శ్రీరాముని ఇలవేల్పు. అంటే గోదాదేవి సీతారాములకే ఆరాధ్య స్థానాన్ని పొందింది. సీతాదేవి ఇలా చెయ్యండి అంటూ మనకేమి చెప్పలేదు , కాని గోదా దేవి మనకు ఎన్నో నియమాలు , ధర్మాలు నేర్పింది.రామచంద్రుడు ప్రక్కన ఉండగా లేడిని కోరి కష్టాలను తెచ్చి పెట్టుకుంది సీత. దొంగని కాదు దండించేది , దొంగలోని దొంగ అనే ప్రవృత్తిని దండించాలి అని ఈనాడు పెద్ద పెద్ద దేశాలు చెబుతున్నారే ఆమాటలు గోదా మనకు ఎప్పుడో చెప్పింది. ప్రకృతి సౌందర్యంలో భగవంతుణ్ణి ఎట్లా చూడాలో నేర్పింది అమ్మ గోదా. శాస్త్ర సారమైన ఎన్నో రహస్యాల్ని అందమైన పాటలుగా అందించింది గోదా. అలా గోదాదేవి ఒక మెట్టు ఎక్కువే , ఆమెకు సాటి ఎవ్వరులేరు. ఆమె పేరు పెట్టుకున్నందుకు గోదావరి నది పవిత్రం అయ్యింది. ఆమె శ్రీరంగంలో రంగనాథుడిని చేరినందువల్ల కావేరీ నది పవిత్రం అయ్యింది. తను స్వామి సన్నిదానం చేరే ముందు మనల్ని అందరిని భాగుచేస్తానని వాగ్దానం చేసింది. మరి స్వామి ఫలింప చేస్తాడా అంటే , ఆమెను పాణిగ్రహణం చేసాడంటే స్వామి ఒప్పుకున్నట్టే కదా.

ఆ మార్గాన్ని మనం ఆశ్రయిస్తే చాలు మనం పరమాత్మను తప్పక అందుకోగలం. గోదాదేవి ధరించి విడచిన మాలని కదా స్వామి ధరించాడు. అందుకే ఈనాటికి శ్రీవెంకటేశుడు బ్రహ్మోత్సవాల్లో శ్రీవిల్లి పుత్తూర్ నుండి గోదా ధరించిన మాలనే తెప్పించుకొని ధరించి , గోదా చేపట్టిని చిలుకనీ తాను చేత ధరించి , పొంగిపోతూ ఊరేగుతాడు.

భగవంతుడికి గోదా ధరించిన మాల అంటే అంత ప్రేమ. ఆమె పాటలని మనం పాడుకోగల్గితే తరించిపోతాం.మనందరం ఆ గోదాదేవి రచించి మానవాళికి అందించిన పాశురాలను పాడుకొని గోదమ్మ కృపకు పాత్రులమవుదాము.



## కొల్హారిలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో, , జూలై 27 (ప్రజాజ్యోతి):** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామంలో ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.గ్రామస్తులు ముందుగా బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ గ్రామంలో ఉన్న డా, బాబా సాహెబ్ అంబేద్కర్, అన్నాబావు సాటే లవిగ్రహాలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడే ఉన్న బు ద్ద విహార్ లో నిర్వహించిన ఆ త్మీయ సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొ ని తతాగద్ భగవాన్ గౌర తం బుద్ధుని విగ్రహనికి పూలమాల చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్నికలో ఇచ్చిన హా మీ మేరకు బుద్ద విహార్ అభి వృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు మొదలు పేడ తామని అన్నారు. గ్రామంలో అందరూ ఇలానే ఐక్యంగా ఉండి ముం దుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండ లాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పా ల్గొన్నారు.





## సరిహద్దు గ్రామాల ప్రజలు

# అక్రమ రవాణాలను అడ్డుకోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- విద్యార్థులకు చదువు ప్రాధా న్యతను తెలియజేసి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి ని సాధించే దిశగా కృషి చేయా లి
- వర్షాకాలం దృష్ట్యా జలపాతా లు, నదులు, వాగుల ను ఈత లకు విద్యార్థులు వెళ్లకుండా ఉండాలి
- జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- యువత గంజాయి, పేకాట, మట్కా లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 27 (ప్రజాజ్యోతి):** సరిహద్దు గ్రామాల ప్రజలు అక్రమ రవాణాలను అడ్డుకోవాలని జిల్లా ఎస్పీ అల్ మహాజన్ సూచించారు విద్యార్థులకు చదువు యొక్క ప్రాధాన్యతను తెలియజేసి ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించేది సదా కృషి చేయాలని వర్షాకాలం దృష్ట్యా జలపాతాలు నదులు, వాగులను ఈతలకు విద్యార్థులు వెళ్లకుండా ఉండాలని జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్పి సూచించారు యువత గంజాయి పేకాట మట్కా లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు వీడీసీల ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధమని వీడీసీ అక్రమాలపై ప్రజలు ఫిర్యాదులు చేయాలని ఆయ న సూచించారు. కొరాట, గిమ్మ తర్నం గ్రామాల ప్రజలతో పోలీ సులు మీకోసం కార్యక్రమం ని ర్వహించారు.ఆదివారం జైనథ్ మండలం లోని మహారాష్ట్ర స రిహద్దులో ఉన్న చనాక కోరాట ప్రాజెక్టును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సందర్శించి నది ప్రవాహ పరిస్థితులను పరి శీలించారు. అదేవిధంగా పెన్ గంగా బ్రిడ్జి వద్ద నది ప్రవాహాన్ని పరిశీలించి యువత ఈత కు రాకుండా తగు జాగ్రత్తలను తీ సుకోవాలని సూచించారు.యు వత చెడు వ్యసనాల బారిన ప డకుండా సన్మార్గం వైపు పయ నించేలా కొరాట, గిమ్మ, తర్నం



మూడు గ్రామాల ప్రజలు,యు వతతో పోలీసులు మీకోసం కా ర్యక్రమాలు ఏర్పాటు చేసి చైత న్య పరిచారు. జిల్లాలో భారీ వ ర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించా లని, బ్రిడ్జిల పైనుండి వరదలు ప్రవహిస్తున్నప్పుడు వాటిని దా టకుండా ఉండాలని, అత్యంత వర్షం పడినప్పుడు ఉరుములు వచ్చినప్పుడు చెట్ల కింద ఉండ కుండా ఉండాలని సూచించా రు. అదేవిధంగా గ్రామాల ప్రజ లను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ ముఖ్యంగా మహా రాష్ట్ర సరిహద్దు లో ఉన్నందున అక్రమంగా దేశిదారు తరలించ కుండా యువత చెడువ్యసనా ల బారిన పడకుండా ప్రజలు జిల్లా పోలీసు యంత్రాంగానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి దిశగా అ డుగులు వేయాలని సూచించా రు. గ్రామాలలో వీడీసీ వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని, విడిసి ల ద్వారా ఎలాంటి అక్రమ పరి స్థితులు నెలకొన్న దానికి జిల్లా పోలీస్ యంత్రాంగానికి తెలి యజేయాలని సూచించారు. అలాగే యువతకు విద్యార్థుల కు చదువు యొక్క ప్రాధాన్య తను తెలియజేసి ఉన్నత ల క్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాల న్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామాలలో గంజాయిని పండిం చకుండా ప్రతి ఒక్కరూ కృషి చే యాలని, గంజాయి వల్ల యు వత భవిష్యత్తును కోల్పోతూ ప్రభుత్వ పథకాలు వర్తించకుం డా ఉంటాయని గమనించాల న్నారు. వర్షాకాలం దృష్ట్యాయు వత విద్యార్థులు జలపాతాలు, నదులు వాగులు వంటి వాటి వద్ద జాగ్రత్తలు వహించాలని, ఈత రానివారు వాటి వద్దకు వెళ్ళకుండా ఉండాలని తెలిపా రు. లోతట్టు బ్రిడ్జిలపై నుండి నీ టి ప్రవాహం జరిగినప్పుడు వా టిని దాటకుండా ఉండాలని, పోలీసులకు సమాచారం అం దించాలని సూచించారు. యు వత చదువుతో పాటు క్రీడారం గంలో కూడా అభివృద్ధి చెందా లని, మూడు గ్రామాల ప్రజల కు యువతకు మూడు వాలీ బాల్ స్పోర్ట్స్ కిట్స్ అందజేసి ప్రోత్సహించారు. చెడు వ్యస నాల బారిన పడిన యువతకు ప్రత్యేకంగా డౌ సెంటర్ల ద్వారా చికిత్స అందించి నయం చేకూ ర్చవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ద్విచక్ర వాహనదారులు ము ఖ్యంగా హెల్మెట్ ను ధరించాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎ ల్ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డి సాయినాథ్, ఎస్సై గౌతమ్, మూడు గ్రామాల ప్రజలు పెద్ద లు, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# ప్రశాంతంగా సి.ఆర్.టి. పరీక్ష

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 27 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేం ద్రంలోని కొమురం భీమ్ కాంప్లె క్స్ లో ఆదివారం నిర్వహించిన సి.ఆర్.టి. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపా రు. కేంద్రంలోని ప్రభుత్వ బాలు రు ఆశ్రమ పాఠశాల, బి.ఎడ్. పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించా రు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సి ఆర్ టి పరీక్ష కోసం కొ మురం భీమ్ కాంప్లెక్స్ లో 9 ప రీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. పరీ క్షకు 2 వేల 651 మంది అభ్య ర్థులు హాజరు కావలసి ఉండ గా 2 వేల 509 మంది విద్యా ర్థులు హాజరు కాగా, 142 మం ది గైర్హాజరయ్యారని, 94.64 శాతం హాజరు నమోదైందని తెలిపారు. ఉదయం 11 గంట ల నుండి నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వ హించడం జరిగిందని, పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థి లను నిబంధనల ప్రకారం సి బ్బంది క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోనికి అనుమతిం చారని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వ హించడం జరిగిందని తెలి పారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించ డం జరిగిందని తెలిపారు. సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్ పలు కేంద్రాలను పరిశీలించి బందోబస్తులో ఉన్న సిబ్బందికి సూచనలు చేశారు. డి.డి. అం బాజీ, స్క్వాడ్లు పరీక్షా కేంద్రాల ను పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన జిపిఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 27 (ప్రజాజ్యోతి):** జిపిఓ (గ్రామ పాలన అధికారులు), లైసెన్స్ సర్వేయర్ల నియామక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అదనపు కలెక్టర్ తో కలిసి పట్టణంలోని చాణక్య హై స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష గదుల్లో జరుగుతున్న పర్యవేక్షణ, అభ్యర్థుల హాజరు, నిబంధనలు పాటింపు, ప్రశ్న పత్రాల పంపిణీ వంటి అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిపిఓ పరీక్షకు మొత్తం 55 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, 37 మంది మాత్రమే హాజరయ్యారని 18 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అలాగే లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు 110 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 84 మంది హాజరైనట్టు కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, నోడల్ అధికారి ఆర్.సుదర్శన్, పర్యవేక్షకులు మోతీరాం, సూర్యారావు, రాజేశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధి కారి పరీక్ష

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 27 (ప్రజాజ్యోతి):** గ్రామ పాలన అధికారుల ని యామకం కోసం నిర్వహిస్తున్న పరీక్షలకు సంబంధించి ఆదివా రం జిల్లా కేంద్రంలోని నలందా కాలేజీలో ఏర్పాటు చేసిన గ్రా మపాలన అధికారుల నియా మక పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహ ణ తీరును పరిశీలించి, అభ్య ర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ని బంధనలకు అనుగుణంగా, ప రీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుం డి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కొనసాగిన గ్రామపాలన అధికారి పరీక్షకు 51 మంది అ భ్యర్థులకు గాను 48 మంది హా జరయ్యారని, ముగ్గురు గైర్హాజ రు అయినట్లు తెలిపారు. కలెక్ట ర్ వెంట అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి,ఆర్ డి ఓ స్రవంతి, ఎమ్మార్వో శ్రీనివాస్, డి టి ఇస్తా రి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిం టెండెంట్, ప్రిన్సిపల్ , తదితరు లు ఉన్నారు.

